క్లుప్తంగా

రావిపాడులో ఎన్నికల ప్రచారం


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మరదలు శ్రీలత

కంభం: మండలంలోని రావిపాడులో శుక్రవారం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు శ్రీలత శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామంలోని ప్రతి గడప వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరించి వచ్చే ఎన్నికల్లో గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డిని, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, ఎంపీపీ భర్త చేగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, వరికుంట్ల పెద్దకోటేశ్వరరావు, ఎంపీటీసీ బాల సుబ్బులు, భూదాటి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఈశ్వరయ్య, రాజయ్య, శ్రీనివాసులు, దస్తగిరి, గురవయ్య, రామకృష్ణయ్య, తోట సుబ్బయ్య పాల్గొన్నారు.

జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దాం..


ప్రచారం చేస్తున్న కల్పనరెడ్డి

గిద్దలూరు రూరల్: జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దాం..అని గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సతీమణి కల్పన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెల్లుపల్లె, వెంగళరెడ్డిపల్లె, అంబవరం గ్రామాల్లో ఆమె శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలన్నారు. ఎంపీపీ కడప లక్ష్మి, మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బి.ఓబులరావు, రాజశేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్

మార్కాపురం: మార్కాపురం అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంటుకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఫారం 12, 12డి దాఖలు చేసిన వారు పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ఆర్ఓ, సబ్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. ఈ నెల 4న పీఓ, ఏపీఓ, ఇతర పోలింగ్ స్టాఫ్, 5,6, తేదీల్లో ఓపీఓలు, 7వ తేదీన పోలీసు పర్సనల్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవచ్చని వివరించారు.

గిద్దలూరు రూరల్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారికి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో ఓటింగ్ నిర్వహించనున్నట్లు ఆర్వో డి.నాగజ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు. అలాగే 85 సంవత్సరాల వయస్సుపైబడిన వృద్ధుల వద్ద వెళ్లి ఓటింగ్ వేయించనున్నట్లు చెప్పారు. ఈ ప్రక్రియ ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

బీజేపీ జెండాకు నిబంధనలు వర్తించవా?

యర్రగొండపాలెం: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి ఎన్నికల నిబంధనలు వర్తించేలా లేవు. ఆ పార్టీ జెండా ఓ మిద్దెపై రెప రెపలాడుతూనే ఉంది. రిటర్నింగ్ అధికారికి అనేక సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు. గతంలో పత్రికల్లో వచ్చినప్పటికీ ఆర్వో సిబ్బంది ఆ జెండాను చూసి చూడనట్లు వెళ్తున్నారు. పట్టణంలోని మార్కాపురం-మాచర్ల హైవే రోడ్డులో ఒక మిద్దెపై బీజేపీ జెండా ఇలా ఎగురుతోంది. వ్యాపారాలకు ఈ ప్రాంతం కూడలి కావడంతో అనునిత్యం కొన్ని వేలమంది ప్రజలు, వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. బహిరంగంగా ఎగురుతున్న ఈ జెండా ఆర్వోకు కనిపించకపోవడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. ఈ విషయం గురించి ఏప్రిల్ 24న సాక్ష్యాలతో సీ విజిల్‌లో పెట్టినప్పటికీ ఫలితంలేకుండా పోయిందని తెలిపారు.

పోలీసులపై టీడీపీ నేతల రుబాబు


ఎస్సైని చుట్టుముట్టిన టీడీపీ నేతలు

తర్లుపాడు: పొదిలిలో చంద్రబాబు ఎన్నికల ప్రచార సభ సందర్భంగా టీడీపీ నేతలు పోలీసులపై రుబాబు ప్రదర్శించారు. బాబు కాన్వాయ్ వద్దకు అనుమతించాలని డ్యూటీలో ఉన్న ఎస్సైపై దురుసుగా ప్రవర్తించారు. మార్కాపురం టీడీపీ నేతలు వి.మల్లికార్జున, ఖాశీం తదితరులు చంద్రబాబు క్వాన్వాయ్‌లోనికి తమ వాహనాలను అనుమతించాలని తోసుకుంటూ లోపలికి వెళ్తుండగా ఎస్సై అడ్డుకోవడంతో ఆయనపై జులుం ప్రదర్శించారు. దీంతో ఎస్సై, టీడీపీ నేతల మధ్య వాగ్వాదం జరిగింది.

తలెత్తుకు తిరిగేలా సంక్షేమ పాలన

- ఉత్సాహంగా సాగిన అన్నా రాంబాబు ఎన్నికల ప్రచారం


కొనకనమిట్లలో సాగుతున్న అన్నా ఎన్నికల ప్రచారం, ప్రచార రథంపై జంకె వెంకటరెడ్డి

కొనకనమిట్ల: కులమతాలు, రాజకీయాలు, అవినీతికి తావు లేకుండా రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగిస్తూ వైఎస్సార్ సీపీ నాయకులు తలెత్తుకుని తిరిగే పరిస్థితిని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని, అటువంటి నాయకుడిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు కోరారు. మండలంలోని కొనకనమిట్ల, పుట్లూరివారిపల్లి, స్టేషన్‌పల్లి, ఎస్సీ కాలనీ, నాగరాజుకుంట, మునగపాడు, బసాపురం, మువ్వాయపాలెం, బచ్చలకూరపాడు గ్రామాల్లో శుక్రవారం వారు ఎన్నికల ప్రచారం చేశారు. జంకె, ఎమ్మెల్యే అన్నా రాంబాబు, మండల నాయకులకు స్థానిక పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. జంకె మాట్లాడుతూ మాటమీద నిలబడే వ్యక్తి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ అబద్ధపు మాటలని, పచ్చి మోసగాడని, అధికారం కోసం ఎన్ని అబద్ధాలైన ఆడతాడనే విషయం ప్రజలకు తెలుసన్నారు. ఇటీవల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి అర్ధరాత్రులు దెయ్యాలు తిరిగే వేళ గ్రామాలకు వెళ్లి తాను గెలవకపోతే ఇక ఎవరికీ కనిపించకుండా పోతానని కాళ్ల వేళ్లా పడుతున్నాడని విమర్శించారు. రాజకీయాల్లో హుందాగా ఉండాలని గెలిచినా, ఓడినా ఒకేలా ఉండాలన్నారు. సౌమ్యుడు, అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అన్నా రాంబాబుకు, దైవభక్తి, సేవా తత్పరుడు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, వైస్ ఎంపీపీ మెట్టు వెంకటరెడ్డి, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, మండల పార్టీ సమన్వయకర్త ఉడుముల గురవారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు శిగినం లక్ష్మీతిరుపతమ్మ, కొండయ్య, పార్లపల్లి సిద్ధానబీ, మెట్టు రమణమ్మ, వెంకటరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కల్లం సుబ్బమ్మ దిబ్బారెడ్డి, కామసాని భారతి శేషిరెడ్డి, కరేటి నాగలక్ష్మి కోటేశ్వరావు, పార్టీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి ఏలూరి సంజీవరెడ్డి, కామసాని శేషిరెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు మెట్టు అల్లూరురెడ్డి, కామసాని వెంకటేశ్వరరెడ్డి, వెంపాటి పోలిరెడ్డి, కంకణాల రమేష్, ఎస్సీ,బీసీ సెల్ నాయకులు చిరుగూరి కోటేశ్వరరావు, కట్టా రమణయ్య, మాజీ సర్పంచ్‌లు, నాయకులు పునుగోటి కొండారెడ్డి, అంజిరెడ్డి, గర్రె శ్రీనివాసులు, చంద్రశేఖర్, యక్కంటి తిరుపతిరెడ్డి, పగడాల, తిరుపతిరెడ్డి, చిన్నపురెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు అభివృద్ధి బాధ్యత నాది

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


బీసీ కాలనీలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

బేస్తవారిపేట: గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని ఆ పార్టీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం బేస్తవారిపేటలోని జంక్షన్, అంబేడ్కర్ కాలనీ, బీసీ కాలనీ, పాపాయిపల్లెలో ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఐదేళ్ల కాలంలో పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా జగనన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారని, మీ కుటుంబానికి మంచి జరిగిందని అనిపిస్తే ఫ్యాన్ గుర్తుపై ఓటేయాలని కోరారు. ఈ ఐదేళ్ల కాలంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరిగిందన్నారు. టీడీపీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని, ఎన్నికలు అయిపోయిన వెంటనే మేనిఫెస్టోను మాయం చేస్తారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తుంటే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని గోబెల్స్ ప్రచారం చేసి నేడు అసాధ్యమైన మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. జగనన్న ఇచ్చే సంక్షేమ పథకాలనే కాపీ కొట్టి, కొన్నింటిని పక్క రాష్ట్రాలవి పెట్టారన్నారు. హామీలు ఇవ్వడమే తప్ప చంద్రబాబు అమలు చేయడన్నారు. చంద్రబాబు హామీలు అమలవ్వాలంటే ఏడాదికి రూ.2 లక్షల కోట్లు కావాలనే అంచన ఉందన్నారు. మోసం చేసేందుకు అమలు చేయలేని మేనిఫెస్టోతో ప్రజలను బురిడి కొట్టించేందుకు చంద్రబాబు కూటమి కుట్రలు చేస్తోందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం జగనన్న 152 సార్లు బటన్ నొక్కి పథకాల లబ్ధిని నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపుకై మరోసారి జగనన్నను సీఎం చేసుకుందామన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కేపీ కోరారు. ఎమ్మెల్యేను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి, జెడ్పీటీసీ బీవీ రాజయ్య, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కొండా రఘునాథరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ టీవీఎస్‌పీ శర్మ, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ ధర్మకర్త బొంతల లక్ష్మణస్వామి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి పెరుమారెడ్డి ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరికల జోరు


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో అన్నా, జంకె


వైఎస్సార్ సీపీకి మద్దతుగా కంచిపల్లె గ్రామస్తులు

గిద్దలూరు రూరల్: టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి బాల్య మిత్రుడు, సమీప బంధువు, టీడీపీ నాయకుడు పాలుగుళ్ల హనుమంతారెడ్డి, మాజీ జెడ్పీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు శుక్రవారం వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డికి మద్దతు తెలియజేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గిద్దలూరు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామని ప్రకటించారు. రెండు రోజుల్లో కేఎస్‌పల్లె పంచాయతీ నుంచి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి పార్టీలో చేరికలు ఉండేలా చూస్తామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఉప్పలపాడు వెంకటరామిరెడ్డి, రత్నారెడ్డి, సునిల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతు పలికిన కంచిపల్లె

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ యువ నాయకుడు పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కంచిపల్లె గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు వైఎస్సార్ సీపీకి మద్దతు తెలియజేస్తూ శుక్రవారం గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో అందరం కలిసి కట్టుగా జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రయత్నిద్దామని నాగార్జునరెడ్డి అన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరం ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించేలా కృషి చేయాలన్నారు. పార్టీకి మద్దుతు తెలియజేసిన కంచిపల్లె గ్రామ నాయకులు వెలిగండ్ల సంపత్‌కుమార్‌రెడ్డి, వెలిగండ్ల మహేష్‌రెడ్డి, గొటికె రవీంద్రారెడ్డి, రఫీ, చిరంజీవి, చెన్నకేశవరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయ, ఉద్యోగుల సంఘ నాయకులు రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.


కేపీని సత్కరిస్తున్న హనుమంతారెడ్డి

కొనకనమిట్ల: మండలంలోని పలు గ్రామాల నుంచి జనసేన యువత వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. కొనకనమిట్ల ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డిల సమక్షంలో శుక్రవారం స్థానిక రామదూతక్షేత్రం వద్ద కొనకనమిట్ల స్టేషన్‌పల్లి, అంబాపురం, వద్దిమడుగు, కాట్రగుంట, నిమ్మారం గ్రామాల నుంచి వచ్చిన జనసేన యువత తమ అనుచరులతో కలిసి మాజీ సర్పంచ్ పునుగోటి అంజిరెడ్డి, జనసేన యువనేత రమాకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. తొలుత జంకె, అన్నా, స్థానిక పార్టీ నాయకులు రామదూతక్షేత్రంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

జగనన్నను గెలిపించుకుంటేనే భవిష్యత్


సంగపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పద్మారెడ్డి

రాచర్ల: పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించి..ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన జగనన్నకు గెలిపించుకుంటేనే రాష్ట్ర ప్రజలకు బంగారు భవిష్యత్ ఉంటుందని మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి అక్క పద్మారెడ్డి అన్నారు. మండలంలోని సంగపేట, సోమిదేవిపల్లె గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి మేలు జరిగిందన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సోమిదేవిపల్లె సర్పంచ్ రేగలగడ్డ రమాదేవి, మాజీ సర్పంచ్‌లు రామసుబ్బామ్మ, వెంగళరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రేగలగడ్డ వెంకటేశ్వర్లు, తప్పెట కోటిరెడ్డి, జి. వెంకట్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎం.వెంకటేశ్వర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రోశిరెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే అన్నాను గెలిపించండి


ప్రచారం చేస్తున్న అన్నా దుర్గాకుమారి, అనూష, సౌజన్య, ఇందిర

మార్కాపురం రూరల్: మార్కాపురం నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు వేసే ప్రతి అడుగూ నియోజకవర్గ అభివృద్ధి కోసమేనని, వచ్చే నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల కోసం ఫ్యాన్ గుర్తుపై వేయాలని అన్నా రాంబాబు సతీమణి దుర్గాకుమారి, కోడలు అనూష, కూతురు సౌజన్య ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వారు పట్టణంలోని 35వ వార్డులో పార్టీ మహిళా నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నా రాంబాబు దాతృత్వం గురించి ప్రజలందరికీ తెలుసుననీ, అన్నా రాంబాబు వంటి మంచి వ్యక్తిని జగనన్న తరపున అసెంబ్లీకి పంపాల్సిన బాధ్యత మార్కాపురం నియోజకవర్గ ప్రజలపై ఉందన్నారు. తర్లుపాడు జెడ్పీటీసీ వెన్న ఇందిర, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుంటక కృష్ణవేణి, వైస్ చైర్మన్ అంజమ్మ, పోరెడ్డి అరుణ, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, దారివేముల హర్షిత, మారంరెడ్డి పుష్పలత, దొడ్డ భాగ్యలక్ష్మి, షేక్ భాను, రోజ్ లిడియా, సవిత పాల్గొన్నారు.

అన్నా రాంబాబును ఆశీర్వదించండి


ప్రచారం చేస్తున్న అన్నా అనూష

మార్కాపురం టౌన్: వైఎస్సార్ జెండాతోనే ఆత్మగౌరవం వస్తుందని, మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి ఓట్లు వేసి అన్నా రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోడలు అన్నా అనూష కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం 32వ బ్లాక్‌లోని పలు వీధుల్లో ఆమె ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 4 సంవత్సరాల 10 నెలల కాలంలో కుల,మత, రాజకీయ బేధం లేకుండా ప్రతి ఒక్కరికి నేరుగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. 32 బ్లాక్ కౌన్సిలర్ షెక్షావలి, కరీంబాషా, కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి, వార్డు ఇన్‌ఛార్జి రోజ్‌లిడియా, పత్తి కృష్ణ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, గత ఐదేళ్ల పాలనలో ప్రజలు అభివృద్ధి అంటే ఏమిటో చవిచూశారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ సోదరుడు తాటిపర్తి సుధాకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని తిరుమలగిరి కాలనీ, ఆర్ అండ్‌బీ బంగ్లా రోడ్డులలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాలకు చెందిన పేదలు ఎనలేని అభివృద్ధి సాధించారని, నవరత్నాల సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా అందరికీ అందేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు అమలు పరిచే పథకాలను ఎన్నికల మేనిఫెస్టోను జగనన్న విడుదల చేశారన్నారు. రాష్ట్రాభివృద్ధితోపాటు అన్ని వర్గాలకు చెందిన పేదలకు పాటుపడుతున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన ఆదేశాల మేరకు ఎమ్మెల్యే అభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కరరెడ్డి పోటీ చేస్తున్నారని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి వారిద్దరినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ మండల అధ్యక్షుడు కొప్పర్తి ఓబులరెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, కొర్రపోలు సుందరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతల ఇంటింటా ప్రచారం


ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కురిచేడు: మండలంలోని పడమరనాయుడుపాలెం, వీవై కాలనీ, పడమరకాశీపురం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు శుక్రవారం ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. గడిచిన ఐదేళ్లలో వైఎస్ జగన్‌మోహనరెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తున్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు, లబ్ధిదారులు ఎదుర్కొన్న సమస్యలు, మళ్లీ వైఎస్ జగన్‌మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే కలిగే ప్రయోజనాలు వివరిస్తున్నారు. దర్శి నియోజకవర్గంలో బూచేపల్లి కుటుంబం 20 ఏళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యానుపై ఓటు వేసి దర్శి ఎమ్మెల్యేగా డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిని, ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కరరెడ్డిని గెలిపిస్తే వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవచ్చని నాయకులు కోరుతున్నారు. సర్పంచ్‌లు బొమ్మనబోయిన మహేష్, సాదం రాజేశ్వరి, జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, జేసీఎస్ కన్వీనరు మేరువ సుబ్బారెడ్డి, ఎన్వీ నాగిరెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగం కన్వీనరు షేక్ సైదా, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ గాలిమూటు దేవప్రసాదు, మండల కన్వీనరు వైవీ సుబ్బయ్య, షేక్ వలి, బొమ్మనబోయిన ఆంజనేయులు, అంకే కృష్ణ, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కేసనపల్లి నాగేశ్వరావు, అనుగొండ వెంకట నారాయణ, బాలయ్య, ఎం.కిరణ్‌బాబు, ప్రచార కమిటీ కార్యదర్శి కె.సంతోష్‌కుమార్, బి.చెంచయ్య, పల్లె పెద్ద లింగయ్య, పల్లె జక్రయ్య, పల్లె లాజరు, సాదం శ్రీను, మూడమంచు బాలయ్య పాల్గొన్నారు.

పండుటాకుల అవస్థలు


కంభం: ఎస్‌బీఐలో పింఛను కోసం వచ్చిన వృద్ధులు


కొమరోలు: యూనియన్ బ్యాంక్ మెట్లపైన కూర్చొన్న వృద్ధులు


బేస్తవారిపేట: ఎస్‌బీఐలో గుంపులుగా ఉన్న పింఛన్‌దారులు

బేస్తవారిపేట: బ్యాంకుల వద్ద పింఛన్ కోసం వచ్చిన వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరి బ్యాంక్ ఖాతాలకు ఆధార్ లింక్ కాలేదని, ఈకేవైసీ చేయించుకోవాలని, ఇన్ యాక్టీవ్ కారణాలతో తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దూరప్రాంతాల వచ్చి గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్యాంక్ అధికారులు చెప్పే సమస్య అర్థంగాక పండుటాకులు విలవిల్లాడారు. ఆధార్‌తో కస్టమర్ సర్వీస్ సెంటర్‌ల వద్ద తీసుకునేందుకు మండే ఎండల్లో గుంపులుగా ఉండాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఇబ్బందులకు కారణమైన ప్రతిపక్ష పార్టీలను వృద్ధులు దుమ్మెత్తిపోస్తున్నారు.

కొమరోలు: సార్వత్రిక ఎన్నికల ఆంక్షల నేపథ్యంలో పింఛన్ పంపిణీ వ్యవహారం మారడంతో పింఛన్‌దారుల కష్టాలు పడుతున్నారు. వలంటీర్లను విధుల నుంచి తప్పించడంతో వృద్ధులు పింఛన్ కోసం నానాఅవస్థలు పడుతున్నారు. ఈ నెల 2వ తేదీ నుంచి పింఛన్‌దారులకు తమ బ్యాంక్ ఖాతాల్లో నగదును జమ చేయడంతో వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతూ బ్యాంక్‌లకు చేరుకుంటున్నారు. బ్యాంక్‌ల్లో సరైన వసతులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

కంభం: పింఛన్ డబ్బుల కోసం వృద్ధులు బ్యాంకుల చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి నెలా నిద్ర లేవక ముందే తలుపుతట్టి ఇంటి వద్దకే వలంటీర్లు పింఛన్ నగదు తెచ్చి ఇచ్చే వారని, ఇప్పుడేమో గంటల తరబడి బ్యాంకులో కూర్చోవాల్సి వస్తోందని వృద్ధులు వాపోతున్నారు. కంభం ఎస్‌బీఐ వద్ద పింఛన్ కోసం వృద్ధులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. కొందరి అకౌంట్లు హోల్డ్‌లో ఉండటంతో వారు తిరిగి డాక్యుమెంట్లు సమర్పించి అకౌంట్లను యాక్టివ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎస్‌బీఐ వద్ద తాకిడి ఎక్కువగా ఉండటంతో ప్రైవేటు కేంద్రాల వద్దకు వెళ్లి గంటల తరబడి ఎండలో నిలబడి పింఛను తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వృద్ధులు వాపోతున్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి


ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం టౌన్: మార్కాపురం నియోజకవర్గం, పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీకి ఓటేయాలని మున్సిపల్ కౌన్సిలర్ దూదేకుల ప్రసాద్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అన్నా రాంబాబుకు మద్దతుగా శుక్రవారం ఆయన శివాజీ నగర్ 4,5 లైన్లలో ఇంటింటా ప్రచారం చేశారు. అన్నా రాంబాబును గెలిపిస్తే మార్కాపురం పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. మంచి మనస్సు, దానగుణమున్న రాంబాబును ఎన్నుకుంటే మార్కాపురం నియోజకవర్గం రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారన్నారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నాయకులు డీవీఆర్, జక్కా ఆదినారాయణ, అన్నా రాము, డి.వలి, పోలిరెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయాలి


ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేపీ సోదరి అరుణారెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): ఫ్యాన్ గుర్తుపై ఓట్లేయాలని వైఎస్సార్ సీపీ గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి అరుణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బోగోలులో ఆమె ఇంటింటా ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్, సర్పంచ్‌లు చేగిరెడ్డి పోతిరెడ్డి, కందుల రామకృష్ణారెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ ఏ.కేశవరెడ్డి, ఎంపీటీసీలు నన్నెబోయిన భాగ్యలక్ష్మి, అనంతరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.